PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 72 | 24 బుధవారం, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## వడ్డెరలకు క్వారీల్లో 33శాతం వాటా

ప్రభుత్వం జీవో విడుదల..

చేతల ప్రభుత్వంఅన్న లోకేశ్

**అమరావతి,జూన్23**
**ప్రజా సీమ ప్రతినిధి**




వడ్డెరలకు క్వారీల్లో 33శాతం వాటా ఇస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. తమది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

మిగతా 2లో...



## ఏపి కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

### 80కి పైగా అంశాలకు గ్రీన్ సిగ్నల్



- వివిధ ప్రాంతాల్లో పెట్టుబడులకు పెద్దపీట
- పరిశ్రమలు, ఐటీ,పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లకు ప్రాధాన్యం
- రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన
- ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన
- జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయం
- అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు

**అమరావతి,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**

ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 80కి పైగా అజెండా అంశాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో...

## వైకాపా కుల,కుట్ర రాజకీయాలు తిప్ప కొట్టాలి

ప్రతి అంశంపైనా అవగాహన పెంచుకోవాలి

మంత్రులకు చంద్రబాబు సూచన

**అమరావతి,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**

కేబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌ను వైసీపీ వెనకేసుకొస్తూ రాజకీయం చేస్తోందన్నారు. వైసీపీ నేతలు కుల మీటింగ్‌లు పెడుతూ కులాల మధ్య చిచ్చు పెట్టే కుట్రల్ని దీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

మిగతా 2లో...

## ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

పద్మభూషణ్ అందుకున్న నటుడు మమ్ముట్టి

పద్మశ్రీలు అందుకున్న మురళీమోహన్, రాజేంద్రప్రసాద్

కార్యక్రమంలో ప్రధాని మోడీ తదితరుల హాజరు

**న్యూఢిల్లీ,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**



రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది.

మిగతా 2లో...

## 11వేల మంది ఉద్యోగులకు లబ్ది

సీపీఎస్ అసోసియేషన్ హర్షం

**అమరావతి,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఏపీ సచివాలయ సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ స్వాగతించింది. జ.వోనెం.57 అమలుపై సీపీఎస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. కేబినెట్ నిర్ణయంతో రాష్ట్రంలోని 11 వేల మంది ఉద్యోగులకు లబ్ది చేకూరనుంది.వెటరన్, ఫ్యామిలీ అఖా కంట్రిబ్యూషన్‌పై స్పష్టతనిచ్చిన సర్కార్.. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపించింది. ఉద్యోగుల గ్రాడ్యుటీ మేరకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరుకు నిర్ణయం తీసుకుంది. దీంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అఖా అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అఖా అసోసియేషన్ పేర్కొంది.

మిగతా 2లో...

## ఎమ్మెల్సీ పేరుతో టిటిడిలో నకిలీ లేఖ

పోలీసులకు ఫిర్యాఉద చేసిన ఎమ్మెల్సీ రాజశేఖర్

**కాకినాడ,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**

డీపీ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పేరుతో నకిలీ టీటీడీ లేఖ కలకలం రేపుతోంది. టీటీడీ దర్శనం కోసం ఎమ్మెల్సీ లెటర్ హెడ్‌తో నకిలీ సిఫార్స్ లేఖ తయారు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులో వచ్చింది. ఈ వ్యవహారంపై కాకినాడ సర్పవరం స్టేషన్‌లో ఎమ్మెల్సీ రాజశేఖర్ ఫిర్యాదు చేశారు. అప్పన్న అనే వ్యక్తి తన సంతకాన్ని ఫోర్జరీ చేసి టీటీడీ లేఖ ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 25న తిరుమల శ్రీవారి దర్శనం కోసం నకిలీ లేఖ సిఫార్సు చేశారని వెల్లడించారు. అప్పన్న అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో సహా ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు.



## ప్రజా సమస్యలపై పిటిషన్స్ కమిటీ చర్చ

నిర్దిష్ట సమయంలో పరిష్కారానికి చొరవ

కమిటీ ఛైర్మన్ రఘురామకృష్ణంరాజు

**విశాఖపట్నం,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**



శాసనసభ పిటిషన్స్ కమిటీ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించినట్లు కమిటీ చైర్మన్ రఘురామకృష్ణంరాజు తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమర్పించిన పిటిషన్లపై సుదీర్ఘంగా చర్చించామని చెప్పారు.

మిగతా 2లో...

## జగన్ కబంధ హస్తాల్లో వైకాపా కాపు నేతలు

- పవన్, బాబుల మధ్య చిచ్చు పెట్టే రాజకీయం
- జగన్ కుల రాజకీయాలపై మండిపడ్డ నిమ్మల

**అమరావతి,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**



జగన్ కబంధ హస్తాల్లో వైకాపా కాపు నేతలు ఇరుక్కున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. వైకాపా నేరస్థులను తయారు చేసే కర్మాగారం అని ఆరోపించారు. కూటమిలో చీలికల కోసం గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోందన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రామలక్ష్మణుల్లా ఎల్లప్పుడూ కలిసే ఉంటారని, వారి బంధం విడదీయటం ఎవరితరం కాదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

మిగతా 2లో...

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన సంబంధించిన నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, ఏపీ జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం తదితర నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అనంతపురం, కడప జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు, బయోగ్యాస్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మొదటి, రెండో దశ కోసం సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లకు సంబంధించి 95 తాత్కాలిక పోస్టుల మంజూరుకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 30 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర కేబినెట్ శుభవార్త చెప్పింది. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వరంగ సంస్థలు, గురుకుల విద్యాసంస్థలు, సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్ల పెంపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, మెమో-57 ప్రకారం 2004 సంవత్సరానికి ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన సుమారు 11 వేల మంది ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ నుంచి పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపడంతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం


మొదటిపేజీ తరువాయి

అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. ప్రఖ్యాత మలయాళ పాత్రికేయుడు పి.నారాయణన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కేటీ థామస్ పద్మవిభూషణ్ అందుకోగా.. సినీ రంగ ప్రముఖులు మమ్ముట్టి, అల్కా యాగ్నిక్‌తో పాటు ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పద్మ భూషణ్ పురస్కారాలను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి నేడు పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నవారిలో సినీ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు. అలాగే, వీరితో పాటు సినీనటుడు మాధవన్, క్రికెటర్ రోహిత్ శర్మ, పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకున్నారు. దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో 66 మందికి అందజేయగా.. మిగతా వారికి మంగళవారం ప్రదానం చేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం

### దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమ అగ్నిప్రమాదంలో ఇద్దరు మృతి
### ఘటనపై ఆరా తీసిన సిఎం చంద్రబాబు
### తక్షణ సహాయ చర్యలకు ఆదేశం
### డిప్యూటి సిఎం పవన్, మంత్రి లోకేశ్ తదితరుల దిగ్భ్రాంతి

**అనకాపల్లి,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**





పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున ప్లాస్టిక్ పైరోలిసిస్ ఆయిల్ తయారీ కంపెనీ దక్షిణ్ ఎనర్జీలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పలువురు కార్మికులు ఫ్యాక్టరీలోనే చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘటన గురించి తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవైపు పోలీసులూ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మా సిటీలోని 'దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమలో జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై సంతాపం వ్యక్తం చేశారు. మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే, ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులను తక్షణమే ఆదుకోవాలని, అత్యంత మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలని వేగవంతం చేశామని అధికారులు తెలిపారు. ప్రమాద తీవ్రతను గమనించి ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ కేంద్రం నుంచి మరొక ఫైర్ ఇంజన్‌ను తక్షణమే ఘటనా స్థలానికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు. ఇకపోతే అగ్నిప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరోవైపు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.'దక్షిణ ఎనర్జీ కెమికల్ ఫ్యాక్టరీ'లో జరిగిన అగ్ని ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రమాదంపై ఆరా తీసిన ఉపముఖ్యమంత్రి... ఇద్దరు కార్మికులు మరణించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పవన్‌కు అధికారులు తెలియజేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించాలని డిప్యూటీ సీఎం సూచించారు. విశాఖపట్నం పరిసర పారిశ్రామిక ప్రాంతాల్లోని అన్ని సంస్థల్లో తక్షణమే భద్రతా తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఫార్మాసిటీ ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా స్పందించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం విషాదకరమని పేర్కొన్నారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాల అమలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని తేల్చి చెప్పారు. ప్రమాదంపై పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు కూడా విచారం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం దురదృష్టకరమని, క్షతగాత్రులకు అధికార యంత్రాంగం మెరుగైన వైద్యం అందిస్తోందని పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని.. పూర్తి వివరాలు త్వరలోనే తెలుస్తాయని అన్నారు.

# 60 ఏళ్ల ప్రయాణంలో శివసేన అంతర్ధాన దశ

### ఉద్ధవ్ స్వయంకృతంతో పార్టీకి ముప్పు
### తండ్రి ఆశయాలు కాపాడడంలో పూర్తిగా విఫలం

**ముంబై,జూన్23ప్రజా సీమ ప్రతినిధి**

మహారాష్ట్రలో బలంగా నిలిచిన శివసేన కథ ఇంక కంచికేనా అన్న చర్చ సాగుతోంది. బాణంలా దూసుకుని వచ్చిన బాల్ ఠాక్రే స్థాపించిన 'శివసేన' సరిగ్గా 60 వసంతాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవ వేడుకలకు సిద్ధం అవుతున్న వేళ..అంతర్ధానానికి దగ్గరవుతోంది. యాదృచ్ఛికమే అయినా 60 వసంతాల పార్టీ ఇలా కావడం స్వయంకృతమే. 1966 జూన్ 19న ముంబైలోని చారిత్రాత్మక శివాజీ పార్క్‌లో బాల్ ఠాక్రే కొబ్బరికాయ కొట్టి ఈ పార్టీని ప్రారంభించారు. నాడు కొద్దిమంది మద్దతుదారులు, వేలాది మంది 'మరాఠీ మానుస్' సాక్షిగా పురుడుపోసుకున్న ఈ ప్రాంతీయ మహావృక్షం.. రెక్కలు విరిగాయి. నేలకొరగడానికి సిద్ధంగా ఉంది. విచిత్రమేమిటంటే.. బాల్ ఠాక్రే స్థాపించిన అసలైన 'శివసేన' పేరు, దాని సాంప్రదాయక 'విల్లు-బాణం' గుర్తు ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే వశమయ్యాయి. మరోవైపు ఉద్ధవ్ ఠాక్రే వద్ద తండ్రి పెట్టిన పార్టీ పేరు కానీ, గుర్తు కానీ మిగల్లేదు. వారి పార్టీ ఇప్పుడు 'శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే)'గా రూపాంతరం చెంది, 'మశాల్' (దివిటీ) గుర్తుతో మనుగడ సాగిస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ దివిటీ సైతం దాదాపు ఆరిపోయే స్థితికి చేరుకుంది. శివసేనను స్థాపించినప్పుడు బాల్ ఠాక్రే రెండు ప్రధాన ఆశయాలను నిర్దేశించుకున్నారు. ఒకటి 'మరాఠీ అస్తిత్వం', రెండోది 'హిందుత్వ సిద్ధాంతం'. కానీ నేడు ఉద్ధవ్ ఠాక్రే తన తండ్రి నుంచి వచ్చిన ఈ రెండు రాజకీయ వారసత్వాలను కాపాడుకోవడానికి తీవ్రంగా పోరాడాల్సి వస్తోంది. బాల్ ఠాక్రే హయాంలో శివసేన సాధించిన శిఖరాగ్రాల నుంచి ఉద్ధవ్ హయాంలో ఎదుర్కొంటున్న జీవన్మరణ పరిస్థితి వరకు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. 1992 జూలై 18న శివసేనలో జరిగిన ఘటన సంచలనంగా మారింది.

మొదటిపేజీ తరువాయి

# ప్రజా సమస్యలపై పిటిషన్స్ కమిటీ చర్చ

ప్రతి సమస్య పరిష్కారానికి నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులను నేరుగా సమావేశానికి తీసుకువచ్చి వారి అభిప్రాయాలను తెలుసుకున్నామని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో సమస్యలను పరిష్కరించేందుకు కమిటీ కృషి చేస్తోందన్నారు. విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కూడా పలు ప్రజా సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వివిధ అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేసినట్లు చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు లాగా ఎమ్మెల్యేలు మరింత చొరవ చూపి సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురావాలని రఘురామకృష్ణంరాజు కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో చర్చించిన సమస్యలను వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో పరిష్కరించేలా చర్యలు చేపడతామని రఘురామ స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# వడ్డెరలకు క్వారీల్లో 33శాతం వాటా

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. 'యువగళం పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూశా. నాటి పాదయాత్ర సమయంలో తమ కులవృత్తిని కొనసాగించేందుకు క్వారీలు కేటాయించాలని వడ్డెర సోదరులు నన్ను కలిశారు. ఆనాడు నేను ఇచ్చిన హామీ మేరకు క్వారీల్లో 33 శాతం వాటాను వడ్డెరలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 126 జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది' అని అన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంపైట్ల వడ్డెర సంఘాల నేతలు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

# వైకాపా కుల,కుట్ర రాజకీయాలు తిప్ప కొట్టాలి

కర్నూలులో ఇటీవల చోటుచేసుకున్న ఘటనను ప్రస్తావించిన సీఎం, గ్రామస్థులే బహిష్కరించిన వ్యక్తులకు వైసీపీ మద్దతుగా నిలవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అనవసర వివాదాల్లోకి లాగేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అలాంటి సందర్భాల్లో కూటమి ఐక్యతను చాటే విధంగా మంత్రులంతా స్పందించాలని సూచించారు. ప్రభుత్వ పనితీరును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలంటే ప్రతి మంత్రి అన్ని శాఖలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై కూడా సీఎం కీలక ప్రకటనలు చేశారు. జొన్నగిరి గ్రామాన్ని 'స్వర్ణ గ్రామం'గా నామకరణం చేయాలని ప్రతిపాదించారు. అలాగే జూలై 3న కడప స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. కులాల మధ్య చిచ్చుపెట్టే ఆ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని మంత్రులకు ఆయన సూచించారు. మంత్రులు అన్ని శాఖలపైనా అవగాహన పెంచుకోవాలి. తన శాఖ పరిధి కాదని కూర్చోకుండా ప్రతి అంశంపై స్పందించాలి. డీఎస్సీ, వివిధ అంశాలపై వైకాపా చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ వ్యవహారంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని అతడి కుటుంబసభ్యులు నమ్మారని మంత్రులు అన్నారు. ఈ అంశంలో వైకాపా రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.

మొదటిపేజీ తరువాయి

# 11వేల మంది ఉద్యోగులకు లబ్ది

ఏపీ కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఏపీఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. సీపీఎస్ నుంచి ఓపీఎస్‌లోకి మెమో 57 ప్రకారం 11 వేలమంది ఉద్యోగులకు మేలు జరిగిందన్నారు. ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవి విరమణ వయసును 60 నుంచి 62కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కేబినెట్ నిర్ణయంతో ఈరోజు ఉద్యోగుల కల నెరవేరిందన్నారు. అందుకే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అంశాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించాలని విద్యాసాగర్ కోరారు.

మొదటిపేజీ తరువాయి

# జగన్ కబంధ హస్తాల్లో వైకాపా కాపు నేతలు

అమరావతిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఓటమి నిరాశ, నిస్పృహలతో, ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి చలికాచుకోవాలని గొడ్డలి పార్టీ చూస్తోందని ధ్వజమెత్తారు. సాక్షాత్తు కలియుగ దేవుడు వేంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేయాలనుకుంటే.. ఆ దేవుడే వారిని మొన్నటి ఎన్నికల్లో శిక్షించారని అన్నారు. పాస్టర్ ప్రవీణ్, కడప పాస్టర్ అభినయ్‌లను అడ్డుపెట్టుకుని మతాల మధ్య చిచ్చు పెట్టాలని జగన్ అండ్ కో చూస్తే బెడిసి కొట్టిందని ఎద్దేవా చేశారు. వైసీపీ కాపు నేతలను రెచ్చగొట్టి, తప్పులు చేయించి, జైలుకు పంపి రేపు బయటకు పోలేక, జీవితాంతం జగన్ చుట్టూ ఉండేలా, ఆయన అజెండా మాత్రమే అమలు చేసేలా పులివెందుల సంస్కృతిని ఏపీలో తీసుకువస్తున్నారని ఆగ్రహించారు. శ్రీలక్ష్మి, అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్‌నాథ్ లాంటి వారితో జగన్ తప్పులు చేయించారని మంత్రి నిమ్మల మండిపడ్డారు. కొందరిని జైలుకు పంపారని, తద్వారా జగన్ ఉచ్చు లోంచి అంత త్వరగా బయటకు రాలేకపోయారని చెప్పుకొచ్చారు. నేరస్థులను తయారు చేసే కర్మాగారం గొడ్డలి పార్టీది అని వ్యంగ్యంగా అన్నారు. బలమైన నేతలను తయారు చేసే కర్మాగారం టీడీపీది అని అభివర్ణించారు. పలువురు నేతలను పెద్దల సభకు పంపింది తెలుగుదేశం పార్టీ అని ప్రస్తావించారు. చదలవాడ, ఆదికేశవులు, పప్పల చలపతిరావు వంటి వారికి టీటీడీ చైర్మన్ పదవి ఇచ్చి టీడీపీ గౌరవించిందని వ్యాఖ్యానించారు. జగన్ అధికారంలో ఉంటే భూమన కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డిలకు అవకాశాలు ఇచ్చారని దుయ్యబట్టారు. బ్రిటీష్ కాలంలో ఉన్న కాపుల రిజర్వేషన్‌ను నీలం సంజీవరెడ్డి తొలగించారని తెలిపారు. దామోదరం సంజీవయ్య ఇచ్చిన కాపుల రిజర్వేషన్‌లని.. కాసు బ్రహ్మానందరెడ్డి తొలగించారని మంత్రి నిమ్మల ఆరోపించారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన ఇచా ఐదు శాతం కాపు రిజర్వేషన్‌లను జగన్ రెడ్డి రద్దు చేశారని ఆగ్రహించారు. కాపు చరిత్రలో రిజర్వేషన్లు ఇచ్చింది దామోదరం సంజీవయ్య, చంద్రబాబు మాత్రమేనని తెలిపారు. నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, జగన్ రెడ్డి కాపు రిజర్వేషన్‌లను రద్దు చేసి కాపు ద్రోహులుగా మిగిలిపోయారని విమర్శించారు. రామలక్ష్మణులా మాదిరిగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి ఉన్నంత కాలం ఎవరూ విడదీయలేరని స్పష్టం చేశారు. వైసీపీకి అధికారం రాదనే అక్కసుతో పవన్ కల్యాణ్, కాపులను జగన్ టా÷-గ్గం÷ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కులాల మధ్య అడ్డుగోడలు ఉండకూడదనే లక్ష్యంతో చంద్రబాబు పని చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# మదనపల్లెలో పర్యటించిన ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి

## - మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత హర్షవర్ధన్ రెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పి.వి మిథున్ రెడ్డి పర్యటన సందర్భంగా మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హర్ష వర్ధన్ రెడ్డి (హర్ష) మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఎంపీకి పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.నియోజకవర్గ అభివృద్ధి,పార్టీ బలోపేతం, యువత పాత్ర తదితర అంశాలపై ఇద్దరూ స్నేహపూర్వకంగా చర్చించినట్లు తెలిసింది.పార్టీ కార్య క్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఎంపీ మిథున్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవు తుందని ఆశాభావం వ్యక్తం చేసిన హర్షవర్ధన్ రెడ్డి,ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా యువజన విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ కిషోర్ కుమార్ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.



# ఏపీఎండిసి కార్మికుల సమస్యలు పరిష్కరించండి.

## ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)

**రైల్వే కోడూరు ( ప్రజాసీమ )**

పెళ్ళి కోడూరు మండలం మంగంపేట లోని ఏపీఎండిసి ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ చెంచు సాయికృష్ణ ను కలిసి కార్మిక సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు. ఈ సందర్బంగా వారు తెలియజేస్తూ గత 18 సంవత్సరాల నుండి సంస్థ అభివృద్ధికి ఇల్లు భూములు ఇచ్చిన ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులుగా పనిచేయు వారి రెగ్యులైజేషన్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్నటువంటి ప్రమోషన్లు సీనియారిటీ ప్రకారం ఇవ్వాలని చనిపోయిన ఔట్సోర్సింగ్ కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న డెత్ ఇన్సూరెన్స్ పది లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని , దాదాపు 18 సంవత్సరాలు పనిచేసి రిటైర్డ్ అవుతున్న అవుట్సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులకు ఇవ్వవలసిన గ్రాట్యూటీ చట్టబద్ధంగా ఇవ్వాలని, రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న గిఫ్ట్ అమౌంట్ ఇవ్వవలెనని పలుమార్లు వ్రాతపూర్వకంగా యాజమాన్యం దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. సమస్యల పైన ఒక కమిటీని నియమించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. గౌరవ మేనేజింగ్ డైరెక్టర్ చొరవ తీసుకుని చనిపోయి ఇబ్బందులు పడుతున్న కార్మిక కుటుంబం లో ఉద్యోగ అవకాశం కల్పించి, పెండింగ్ లో ఉన్నటువంటి డెత్ ఇన్సూరెన్స్ ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని, పెండింగ్ లో ఉన్న మిగతా కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురసాల దినేష్, బత్తలహరి, నారదాసు మణికంత, గుంటిగోగుల రాజాచారి, పార్ల వెంకటకిషోర్, సిరివెళ్ల రసూల్, బత్తల నరసింహ, మహబూబ్ బాషా పాల్గొన్నారు.



# అరాచకాలు చేసే వారు అభివృద్ధిపై మాట్లాడడం హాస్యాస్పదం

## - మదనపల్లికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి చేసింది శూన్యం- ఉనికి కోసం వైఎస్సార్సీపీ నాయకుల ఆరాటం

## - ఘాటుగా విమర్శించిన తెలుగుదేశం నాయకులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అరాచకాలు చేసే వారికి అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదని,మదనపల్లి అభివృద్ధికి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చేసింది శూన్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం మదనపల్లి టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌర వాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా), టౌన్ జనరల్ సెక్రటరీ రామాంజ నేయులు, క్లస్టర్ ఇంచార్జి కదిరి రాజ్ కుమార్, యూనిట్ ఇంచార్జి కొప్పుల హరినాథ్, తెలుగు యువత ప్రణయ్ రాయల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిం చింద న్నారు. ఆ పార్టీ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలకు అంతు లేదని తద్వారా రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదన్నారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజా సంక్షేమంతోపాటు రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు పార దర్శకంగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూటమి అన్నదమ్ముల్లాగా అహ ర్నిశలు శ్రమిస్తూ రాష్ట్ర సర్వతో ముకాభి వృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్న క్యాంటీన్లు,స్త్రీ శక్తి వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలి చాయన్నారు. ప్రజా రాజధాని అమ రావతి, ఏపీ ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టులు శరవేగంగా జరుగుతున్నా యన్నారు. ఇకపోతే వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో రుషికొండలో నిర్మించిన విలాసమైన భవనాల కోసం నిధులు దుర్వి నియోగం చేస్తున్నపుడు జగన్ మోహన్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. మదనపల్లి ప్రజలు ఎంపీ మిథున్ రెడ్డిని మూడు పర్యాయాలు గెలిపిస్తే మదన పల్లికు ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడి ప్రజల దశాబ్దాల కల అయిన మదనపల్లి




జిల్లాను సాకారం చేశారని,దానిని జీర్ణించు కోలేకనే అనవసరపు ఆరోపణలు చేస్తున్నా రన్నారని విమర్శించారు. అంతే కాకుండా ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారధ్యంలో మదనపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోం దన్నారు. గతంలో చారిత్రాత్మక బీటి కళాశాలను యూని వర్సిటీ చేసినట్లు హడావిడి చేసి ప్రజలను మభ్యపట్టిం చారన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేస్తే ఓర్వలేని గొడ్డలి పార్టీ విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రతిభతో కష్టపడి ఉద్యోగాలు సాధించిన 16 వేల మంది టీచర్లను అనుమానిస్తూ మాట్లా డడం దురదృష్టకరమన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తమ ఉనికిని కాపాడు కోవ డానికి వైసిపి నాయ కులు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని,మరో 20 ఏళ్లపాటు ఏపీలో కూటమి పాలన కొనసాగడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎంపీ మిథున్ రెడ్డి,ఆ పార్టీ నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు.

# వేర్‌బుల్ టెక్నాలజీలతో భవిష్యత్ కంప్యూటింగ్‌కు కొత్త దిశ

## - మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం- హాజరైన స్పేషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ గ్రూప్ డైరెక్టర్,ఏంజెల్ ఇన్వెస్టర్ డాక్టర్ మల్లేశం





**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో మంగళవారం ఇంటర్నేషనల్ రిలేషన్స్ సెల్ ఆధ్వర్యంలో స్పేషియల్ కంప్యూటింగ్ మరియు వేర్‌బుల్ టెక్నాలజీల భవిష్యత్ అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికా లోని బోస్టన్ నగరంలో గల నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీకి చెందిన స్పేషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ గ్రూప్ (ఎస్ఐఎన్ఆర్ జి) డైరెక్టర్,ఏంజెల్ ఇన్వెస్టర్ డాక్టర్ మల్లేశం దాసరి హాజరై అధ్యాపకులు,విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం సంప్రదాయ స్క్రీన్ ఆధారిత కంప్యూటింగ్ నుంచి స్పేషియల్ కంప్యూటింగ్ వైపు వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు.డిజిటల్ ప్రపంచాన్ని భౌతిక ప్రపంచంతో అనుసంధానించే సాంకేతికతలు మానవ-యంత్ర పరస్పర చర్యల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏ.ఆర్),వర్చువల్ రియా లిటీ (వి. ఆర్),మిక్స్డ్ రియాలిటీ (ఎం.ఆర్), ఎక్స్ టెండెడ్ రియాలిటీ (ఎక్స్ ఆర్),స్పేషియల్ ఇంటెలిజెన్స్, మొబైల్ కంప్యూటింగ్,వైర్‌లెస్ సెన్సింగ్ మరియు వేర్‌బుల్ టెక్నాలజీలలో జరుగుతున్న అభి వృద్ధులను ఆయన వివరించారు.ఆపిల్ విజన్ ప్రో వంటి ఆధునిక పరికరాలు, లైడార్ సెన్సార్లు,డెప్త్ సెన్సింగ్ టెక్నాలజీలు,కృత్రిమ మేధస్సుతో కూడిన స్మార్ట్ గ్లాసెస్ ద్వారా వినియోగదారులు మరింత సహజమైన త్రీ-డైమెన్షనల్ అనుభూతిని పొందగలరని తెలిపారు.కంటి కదలికలు,చేతి సంకేతాలు, వాయిస్ కమాండ్ల ద్వారా పరికరాలను నియంత్రించే సాంకేతికతలు భవిష్యత్ కంప్యూటింగ్‌కు కొత్త దిశను చూపుతున్నా యన్నారు. వైద్యం,శస్త్రచికిత్సలు, పరిశ్రమలు, విద్య,జాతీయ భద్రత,వినోదం,గేమింగ్ మరియు అంతరిక్ష పరిశోధన వంటి రంగాల్లో ఈ సాంకేతికతల వినియోగం వేగంగా విస్తరిస్తోందని,తద్వారా నూతన ఉద్యోగ అవ కాశాలు సృష్టించబడుతున్నాయని వివరించారు.ఈ కార్య క్రమంలో మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,అసోసియేట్ డైరెక్టర్ (ఇంటర్నే షనల్ రిలేషన్స్) డాక్టర్ యు. విజయలక్ష్మి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పీలేరులో ఘనంగా పీర్ల ప్రతిష్ఠాపన

## మొహర్రం ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

**పీలేరు ప్రజా సీమ :**

మొహర్రం (పీర్ల పండుగ) సందర్భంగా పీలేరు పట్టణంలో నాలుగు ప్రాంతాల్లో పీర్లను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ప్రారంభించారు. తొలుత జెండామాను వద్ద ఉన్న పీర్లను సంప్రదాయం ప్రకారం చావడికి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. పీర్ల పండుగ నిర్వహణ కోసం గతంలో రాజులు మాన్య భూములను కేటాయించినట్లు స్థానిక పెద్దలు పేర్కొంటు న్నారు. పీలేరు మండలంలో సుమారు 15 ఎకరాల మేర పీర్ల మాన్యం ఉన్నట్లు సమాచారం. మొహర్రం సందర్భంగా హజరత్ ఇమామ్ హసన్, హజరత్ ఇమామ్ హుస్సేన్‌ల త్యాగాలను స్మరించుకుంటూ పీర్లను ప్రతిష్ఠించే ఆనవాయితీ కొనసాగుతోంది. ఇస్లాం చరిత్రలో విశిష్ట స్థానం పొందిన ఈ ఇద్దరు మహనీయుల స్మారకార్థం దేశవ్యాప్తంగా మొహర్రం వేడుకలు నిర్వహిస్తారు.పీలేరు నియోజకవర్గంలోని బోడుమల్లువారిపల్లె, దొడ్డిపల్లి, కేవీపల్లి, కలకడ, కలికిరి, వాయల్పాడు, గుర్రంకొండ తదితర ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున పీర్ల ప్రతిష్ఠాపనలు నిర్వహించి భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. స్థానిక ప్రజలు, యువకులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు సామరస్య వాతావరణంలో పండుగ ఏర్పాట్లలో పాల్గొంటూ మొహర్రం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు



# పీలేరు నెట్టిబండ కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం..

**పీలేరు (ప్రజాసీమ):**



గుడ్ షెఫర్డ్ అనాధ పిల్లలు మరియు వృద్ధాశ్రమ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పీలేరు పట్టణంలోని నెట్టిబండ కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పురం రామ్మూర్తి మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలు, అనాధలు, వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సేవా సంస్థలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.అనంతరం తిరుపతిలోని ఎస్వీఆర్ఆర్జీజీ ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగం శాఖాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ పి.ఎ.ఎస్. చలపతి రెడ్డి మాట్లాడుతూ, కంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే అనేక సమస్యలను నివారించవచ్చని చెప్పారు. క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా చూపును సంరక్షించుకోవచ్చని వివరించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో మొత్తం 30 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో 15 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి తదుపరి చికిత్సల కోసం సిఫార్సు చేశారు. శిబిరానికి హాజరైన వారికి అవసరమైన వైద్య సలహాలు, మందులు కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ అనాధ పిల్లలు మరియు వృద్ధాశ్రమ సేవా సొసైటీ అధ్యక్షులు ఈశ్వర్ బాబు, సభ్యులు చిన్న రెడ్డప్ప, వినయ్ కుమార్, తిరుపతి రుయా కంటి ఆసుపత్రి సిబ్బంది సుధాకర్, ఎం. సంతోష్ కుమార్, ఎం. జయప్రకాష్, జి. వినయ్ కుమార్, స్థానిక టీడీపీ నాయకులు పోలిశెట్టి సురేంద్ర (చాపల సూరి), వార్డు సభ్యులు నాగేంద్ర, ఆటో రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# అంతర్రాష్ట్ర సైబర్ ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు

## - సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు రూ.21 లక్షల కుచ్చుటోపీ- డాలర్ల ఆశ చూపి నిలువునా దోచేశారు

## - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి





**మదనపల్లె (ప్రజా సీమ) :**

విదేశాల నుంచి భారీగా డాలర్లు పంపిస్తున్నామని ఆశచూపి సైబర్ మోసానికి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా గుట్టును అన్నమయ్య జిల్లా పోలీసులు రట్టు చేశారు.మంగళవారం మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.మదనపల్లె మండలం పప్పిరెడ్డిపల్లెకు చెందిన వడ్లూరి మోహన్ కుమార్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు.మార్చి 22న అతనికి ఒక అంతర్జాతీయ నంబర్ నుంచి వాట్సాప్ కాల్ రాగా,అందులో మాట్లాడిన వ్యక్తి తన పేరు ఎడ్విన్ అని,అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో చిన్నపిల్లల వైద్యుడినని పరిచయం చేసుకున్నాడు.వాట్సాప్ చాటింగ్ ద్వారా మోహన్ కుమార్‌తో పరిచయం పెంచుకున్న ఆ సైబర్ నేరగాడు,ఏప్రిల్ 4వ తేదీన తాను ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నానని,తన వద్ద ఉన్న 2.5 లక్షల అమెరికన్ డాలర్లను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారని నమ్మబలికాడు.వాటిని విడిపించుకోవడానికి క్లియరెన్స్ ఫీజు చెల్లించాలని,సహాయం చేస్తే ఆ డాలర్లు ఇస్తానని ఆశ చూపాడు.అతని మాటలు నమ్మిన బాధితుడు ఏప్రిల్ 4 నుంచి 15వ తేదీ వరకు పలు దఫాలుగా నిందితులు సూచించిన వివిధ బ్యాంకు ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా మొత్తం రూ.21,37,200 బదిలీ చేసి నిలువునా మోసపోయాడు.తాను మోసపోయానని గ్రహించిన బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న మదనపల్లె తాలూకా పోలీసులు,ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ బి.పావని పర్యవేక్షణలో సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు వేగవంతం చేశారు.తాలూకా సీఐ కె.కళా వెంకటరమణ,ఎస్ఐ రామకృష్ణారెడ్డి,సైబర్ సెల్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో మంగళవారం ఉదయం మదనపల్లె - తిరుపతి ప్రధాన రహదారిలోని తట్టివారిపల్లె క్రాస్ వద్ద శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో ఈ కేసులో ప్రధాన నిందితులైన అస్సాం,త్రిపుర రాష్ట్రాలకు చెందిన సురజిత్ చేతియా,అహోట్లియన్ క్రైపెంగ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరి వద్ద నుంచి రూ.2 లక్షల నగదు,3 సెల్ ఫోన్లు,వివిధ బ్యాంకులకు చెందిన 57 పాస్ బుక్కులు,35 ఏటీఎం కార్డులు,49 చెక్ బుక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ క్లిష్టమైన కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను,సైబర్ సెల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ ముఠా అరెస్ట్ నేపథ్యంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,జిల్లా ప్రజలనుద్దేశించి ప్రత్యేకంగా మాట్లాడుతూ కష్టపడకుండానే సులభంగా డబ్బు వస్తుందంటే అందులో కచ్చితంగా మోసం దాగి ఉందని ప్రజలు గ్రహించాలన్నారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే అంతర్జాతీయ వాట్సాప్ కాల్స్,విదేశీ బహుమతులు,డాలర్ల పేరుతో వచ్చే మెసేజ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని,అత్యాశకు పోతే ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లు దోచేస్తారని హెచ్చరించారు.ఎవరైనా ఏమాత్రం అనుమానం వచ్చినా లేదా సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోయినా బ్యాంక్ ఖాతా వివరాలు,ఓటీపీలు పంచుకోవడం ఆపేసి తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు గానీ,సమీపంలోని పోలీసులకుగానీ ఫిర్యాదు చేయాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి తనయుడు రాజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**రైల్వే కోడూరు (ప్రజా సీమ ):**


రైల్వే కోడూరు పట్టణంలో వైసీపీ రాష్ట్ర వైస్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తనయుడు రామిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి రాజ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ పార్టీ నాయకులు ఈ సందర్భంగా నాయకులు అభిమానులు కార్యకర్తలు ఒకరికొకరు కేకు తినిపించుకొన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు దార్ల చంద్రశేఖర్, గోపి, ఆర్వి రమణ, సుబ్రమణ్యం రాజు , మాజీ ఎంపిటిసి ఆనంద్ యాదవ్, ఎంపిటిసి మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లు క్రిష్ణా రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రమణ రెడ్డి, రెడ్డయ్య రెడ్డి బత్తల సుబ్రహ్మణ్యం, అనంతరాజుపేట షఫీ, కుంచం హరి, ప్రసాద్, సంటి నాగరాజు, వెంకటేష్, ఓబనపల్లి మణి, శివయ్య, రాము, లక్ష్మీపతి, శ్రీరాములు మరియు పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ప్రైవేటీకరణతో ప్రజారవాణా వ్యవస్థ బలహీనం

## - ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు చేతుల్లో పెట్టే కుట్రలు - వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన



**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏపిఎస్ఆర్టిసిని ప్రైవేట్ పరం చేసే చర్యలను ఆపివేయాలని కోరుతూ జిల్లా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ మరియు మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మకి మంగళవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతో రాష్ట్ర ప్రజలకు అందుబాటులో భద్రంగా, తక్కువ ఖర్చుతో రవాణా సేవలు అందిస్తున్న ఏపీఎస్ ఆర్టీసీని ప్రైవేటీకరణ దిశగా నడిపించే కూటమి ప్రభుత్వ చర్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీని క్రమంగా ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు ప్రజా రవాణా వ్యవస్థను బలహీనపరచే ప్రమాదకర చర్యలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు.వైఎస్ఆర్సిపి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా 11,495 బస్సులతో 14,123 గ్రామాలకు సేవలు అందిస్తూ రోజుకు సుమారు 35 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చుతోందన్నారు. సంస్థలో దాదాపు 46 వేల మంది ఉద్యోగులు పనిచేస్తూ రాష్ట్ర ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్నారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి వేలాది మంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించిందన్నారు.అయితే నేడు కూటమి ప్రభుత్వం విద్యుత్ బస్సుల పేరుతో మళ్లీ ప్రైవేటీకరణకు మార్గం సుగమం చేయడం విచారకరమని,రాష్ట్రంలో ఇప్పటికే 1,050 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే ప్రణాళిక అమలులో ఉండగా,మరో 1,000 విద్యుత్ బస్సులను కొనుగోలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.అయితే ఈ బస్సులను ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించకుండా ప్రైవేటు ఆపరేటర్లకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు.విద్యుత్ బస్సుల కోసం కొన్ని డిపోలను ఖాళీ చేయించడం,వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ద్వారా ఆర్టీసీకి చెందిన విలువైన భూములు,ఆస్తులు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన అన్నారు.ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప మాట్లాడుతూ ఆర్టీసీని బలోపేతం చేయాలంటే ప్రైవేటీకరణ పరిష్కారం కాదు.ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయడం,కొత్త బస్సులను కొనుగోలు చేయడం,ఉద్యోగుల సంక్షేమాన్ని పరిరక్షించడం,ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించడం వంటి చర్యలే సరైన మార్గమన్నారు. ప్రజల సొమ్ముతో నిర్మించబడిన ప్రజా రవాణా వ్యవస్థను ప్రైవేటు చేతుల్లో పెట్టే ఏ ప్రయత్నాన్నైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.ఆర్టీసీ ఉద్యోగులు,కార్మిక సంఘాలు చేపట్టే న్యాయమైన ఉద్యమాలకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,ఎస్.టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ట్రేడ్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్,నాగేంద్ర బాబు, ఎన్.నవాజ్,జిల్లా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఖిజర్ ఖాన్,షానవాజ్,నూర్ మొహియుద్దీన్ ఖాన్,ఆవుల సోమశేఖర్ రెడ్డి,మాధవ రెడ్డి,సాంబశివా రెడ్డి,నాగమణి,అమ్మజాన్,ఆటో ఫయాజ్,బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క ఆహార వ్యాపారి ఆహార భద్రత శిక్షణ (ఫాస్టాక్) ధ్రువపత్రాలు పొంది ఉండాలి.

**కడప (ప్రజా సీమ)**

ప్రతి ఒక్క ఆహార వ్యాపారి ఆహార భద్రత శిక్షణా ధ్రువపత్రాలను పొందాలని ఆహార భద్రత శిక్షణరాలు పాలకొలను యశోదా దేవి అన్నారు. వేంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనంలో మంగళవారం ఆహార తయారీవ్యాపారులకు జాతీయ ఆహార భద్రతా సంస్థ ఆమోదించిన ఖీూూ× =ూజు 2006, 2017 అక్టోబర్ 6 ఇన్ టర్న్ ఆఫ్ సెక్షన్ 16(3)ఎ, 2011 లైసెనింగ్, రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫుడ్ బిజినెస్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ షెడ్యూల్ 4 ప్రకారంగా ఆహార వ్యాపారులకు ఆహార భద్రత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.(ఖీూూజ) ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ఆహార భద్రత, ఆహార నాణ్యత, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగాపాటించాలన్నారు. అమ్మకపుదారులు పరిశుభ్రమైన,నాణ్యమైన ఆహారాన్ని తయారు చేయాలన్నారు. ఆహారంలో చోటు చేసుకునే కల్తీని గుర్తించాలని, ఆహారంలో కలిపే రంగులు మోటో టేస్టీ సాల్టును వాడకూడదన్నారు. ా. ా. జ. ×. జు. ా. ్ సంస్థ యొక్క ఆహార భద్రత శిక్షణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ పూజారి రెడ్డి శేఖర్ మాట్లాడుతూ వేంపల్లి మండలంలోని ఆహార సంబంధ వ్యాపార యజమానులందరూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ శిక్షణా ధ్రువ పత్రం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ా. ా. జ. ×. జు. ా. ్ సంస్థ కడప జిల్లా ఇన్చార్జి నసీబ్ జాన్, ఎగ్జిక్యూటివ్స్, ఆహార సంబంధ వ్యాపార యజమానులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులు, ఉద్యోగులు, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైంది -ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ

**పీలేరు(ప్రజా సీమ) :**



రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల పాలనలో భవన నిర్మాణ కార్మికులు, ఉద్యోగులు, రైతులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ విమర్శించారు.మంగళవారం పీలేరు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో నర్సింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాధాకృష్ణ మాట్లాడుతూ, గత ప్రభుత్వాల హయాంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల లక్షలాది మంది కార్మికులు నష్టపోయారని తెలిపారు. ఆ నిధులను తిరిగి సంక్షేమ బోర్డులో జమ చేసి, పూర్తిగా కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డును బలోపేతం చేసి, కార్మికుల నమోదు, పునరుద్ధరణ, ప్రమాద బీమా, ప్రసూతి సహాయం, విద్యా సహాయం, మరణ పరిహారం వంటి అన్ని పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వతీకరించకపోవడం, ప్రజారంగ సంస్థలను బలహీనపరచడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం, ప్రభుత్వ సేవల ప్రైవేటీకరణ కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విడనాడి, కార్మికులు, ఉద్యోగులు, రైతులు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, లేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నర్సింహులు, రాష్ట్ర సమితి సభ్యురాలు కవిత, దామోదర్, రెడ్డి భాషా, మార్కొండా రెడ్డి, శామీర్, రాజ్‌కుమార్, అజయ్, మదార్, శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజుల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం....

## వైయస్సార్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మడగలం శ్రీనివాసులు.

**పుల్లంపేట,(ప్రజా సీమ)**



రాష్ట్రంలో లక్షలాదిమంది పేద,మధ్యతరగతి విద్యార్థుల లను ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తూ వారిని నిలువునా దోచుకుంటు న్నాయని, వాటిని నియంత్రించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం,ఆ శాఖ ఉన్నత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు అవినీతి మత్తులో కూరుకు పోయారని మడగలం శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైనాయి. కానీ ఇదే తడవుగా ప్రైవేట్ విద్యాసంస్థలు పేద బాల, బాలికల నుంచి వేల నుంచి లక్షల రూపాయల వరకు ముక్కు పిండి వారి తల్లిదండ్రుల నుంచి ఫీజులు బలవంతంగా వసూలు చేస్తున్నారు.బాల బాలికల విద్య ప్రాథమిక హక్కుగా రాజ్యాంగం చెబుతుంది. 6 నుంచి 16 సంవత్సరాల వరకు ఉచిత మరియు నిర్బంధ విద్య తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో నారాయణ, భాష్యం,చైతన్య విజ్ఞాన్ వంటి వేలాది ప్రైవేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల పుట్టగొచ్చిన ఫీజులు లక్షల్లో వసూలు చేస్తున్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని రావాలనే ఉద్దేశంతో శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నాడు- నేడు పథకం ద్వారా వేలాది పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది. అలాగే ప్రవేట్ పాఠశాలల,కాలేజ్ లలో ఫీజులు నియంత్రించడం కోసం జీవో ఎంఎస్53, 54 లను జూన్ 24 తేదీన2021-2024 వ సం.. లో జగనన్న ప్రవేశపెట్టారు. ఈ జీవ ప్రకారం గ్రామీణ పంచాయతీ పరిధిలో ఫీజులు ఒకటినుంచి ఐదు తరగతులకు 10వేలు, మున్సిపాలిటీల్లో 11000 కార్పొరేషన్ లో 12000 కాగా 6 నుంచి 10 తరగతులు వరకు పంచాయతీలో 12 వేలు,మున్సిపాలిటీలో 15 కార్పొరేషన్ల 18 వేల రూపాయలు ఫీజులుగా రాష్ట్ర ప్రభుత్వం జీవోలు నిర్ణయించింది. అదేవిధంగా కాలేజీలలో ఇంటర్ విద్యార్థులకు ఫీజులు 15000, 17000, 20,000 వేలు గా నిర్ధారించింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంకి ప్రైవేటు కళాశాలలపై నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా ఫీజులను లక్షల్లో పేద విద్యార్థుల నుంచి వసూలు చాలా దారుణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలోనే ప్రైవేట్ కళాశాలల్లో పై ఉక్కు పాదం మోపాలని ఆయన కోరారు.

ప్రజాసీమ

# పీలేరు ఆర్టీసీ డిపోలో అవినీతి, అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

## -డీఎం, డిపీటీఓలపై డ్రైవర్, కండక్టర్ ఆరోపణలు

## -సమగ్ర విచారణకు విజ్ఞప్తి

**పీలేరు (ప్రజా సీమ)**

అన్నమయ్య జిల్లా పీలేరు ఆర్టీసీ డిపోలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ డ్రైవర్ గోవిందు, కండక్టర్ సురేంద్ర ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. డిపోలో చోటుచేసుకున్న పలు అవకతవకలను ప్రస్తావిస్తూ సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరారు.ఫిర్యాదు ప్రకారం, శ్రీహరికోట, అరుణాచలం, శ్రీశైలం వంటి యాత్రలకు ప్రత్యేక బస్సులు నడిపిన అనంతరం డీఎం, డిపీటీఓ ఆదేశాల మేరకు నాన్-మాస్టర్ టికెట్ల ద్వారా ప్రయాణికులకు టికెట్లు జారీ చేశారని, దీనివల్ల ఆర్టీసీకి లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని ఆరోపించారు. శబరిమల యాత్ర బస్సుల విషయంలో ఒక్కొక్కరికి ఒకటి లేదా రెండు మాస్టర్లు మాత్రమే ఇవ్వాల్సి ఉండగా, ఎన్ఎంయూ సంఘానికి చెందిన డ్రైవర్ రాజుబాబుకు ఏకంగా 72 మాస్టర్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. అలాగే టోల్‌గేట్ బిల్లుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా కూడా ఆర్టీసీకి భారీ నష్టం జరిగిందని ఆరోపించారు.పలు ప్రమాదాలకు కారణమైన కొంతమంది డ్రైవర్లపై చర్యలు తీసుకోకుండా, కొందరు అధికారుల జోక్యంతో కేసులు పక్కన పెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చెన్నై సర్వీసులో ప్రమాదానికి గురైన డ్రైవర్ నరసింహులుపై కూడా చర్యలు తీసుకోకుండా భారీ మొత్తాలు తీసుకొని ఉద్యోగంలో కొనసాగించారని ఆరోపించారు. అలాగే పీలేరు చిత్తూరు నైట్ అవుట్ వెళుతుండగా కల్లూరు వద్ద ఒక తాగుబోతును గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో డ్రైవర్ కృష్ణ పను బలిపశువును చేశారు.అదేవిధంగా, మహిళా శక్తి టికెట్లను దుర్వినియోగం చేసిన కండక్టర్ ప్రసాద్‌పై ఫిర్యాదులు రావడంతో సస్పెండ్ చేసినట్లు, ఆల్కహాల్ పరీక్షలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలిన కండక్టర్ శంకరయ్యకు కూడా కొంతమంది యూనియన్ నాయకుల జోక్యంతో తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా డిపోలో దాదాపు 13వేర్వేరు సంఘటనల్లో అక్రమాలు జరిగాయని, ఎన్ఎంయూ నాయకుల సూచనల మేరకే డీఎం, డిపీటీఓలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డ్రైవర్ గోవిందు, కండక్టర్ సురేంద్ర ఆర్టీసీ ఎండీకి పంపిన ఫిర్యాదులో వపేర్కొన్నారు.




# ప్రజలకు మంచి జరిగితే వైసీపీ నాయకులు ఓర్చుకోలేరు

## – టౌన్ బ్యాంక్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు అసత్య ఆరోపణలు– రాజకీయాలకు అతీతంగా టౌన్ బ్యాంక్ అభివృద్ధి

## – కోఆపరేటివ్ టౌన్ బ్యాంక చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వందేళ్లకుపైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నిబంధనల ప్రకారమే నడుస్తోందని, రాజకీయ స్వార్థం కోసం కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాలను డిపాజిట్ దారులు, షేర్ హోల్డర్లు నమ్మవద్దని బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులు,ప్రజాప్రతినిధులు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బ్యాంక్‌పై చేసిన అవక తవకల ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. బ్యాంక్ లావాదేవీలు అత్యంత పారదర్శకంగా సాగుతున్నాయని, ఎలాంటి విచారణకైనా తాము సిద్ధమని సవాల్ విసిరారు.తాను వ్యక్తిగతంగా తెలుగుదేశం పార్టీకి చెందిన వాడనైనప్పటికీ, బ్యాంక్ నిర్వహణలో ఏ రోజూ రాజకీయం చూపించలేదని చైర్మన్ స్పష్టం చేశారు.బ్యాంక్‌కు వచ్చే ఖాతా దారులను నువ్వు ఏ పార్టీ అని అడగలేదని, కేవలం వారి అవసరాలను (వివాహాలు,ఇళ్ల నిర్మాణం,వైద్య ఖర్చులు) బట్టి మాత్రమే రుణాలు అందించామని చెప్పారు.ప్రజల సొమ్మును కాపాడే పూర్తి బాధ్యత తమపై ఉందన్నారు.

**పక్కాగా రుణాల పంపిణీ..సురక్షితంగా డిపాజిట్లు**

బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి రుణాల వివరాలను ఆయన గణాంకాలతో సహా వెల్లడించారు. బ్యాంక్‌లో ప్రస్తుతం రూ.106 కోట్ల డిపాజిట్లు, రూ.5 కోట్ల రిజర్వులతో కలిపి మొత్తం రూ.111 కోట్లు ఉన్నాయన్నారు. మొత్తం నిధుల్లో 73% (రూ. 81 కోట్ల చిల్లర) మదనపల్లె, పుంగనూరు, వి.కోట బ్రాంచ్‌ల పరిధిలో రుణాలుగా ఇచ్చామన్నారు.ఇచ్చిన రూ. 81 కోట్ల రుణాలలో 40 శాతం బంగారు రుణాలు (గోల్డ్ లోన్స్) కాగా,మిగిలిన 60 శాతం మార్ట్‌గేజ్ (ఆస్తి తాకట్టు) రుణాలు ఉన్నాయన్నారు.రూ.10 లక్షల విలువైన మార్ట్‌గేజ్ రుణానికి ప్రతిగా రూ.35 నుండి 40 లక్షల విలువైన ఆస్తులను సెక్యూరిటీగా తీసుకున్నామని, ఇంజనీరింగ్ స్టాఫ్ క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే లోన్లు ఇచ్చామని తెలిపారు.రూ.10 లక్షలు దాటిన ప్రతి రుణానికి ఐటీ రిటర్న్స్ తప్పనిసరి చేశామన్నారు.



**రూ.21 కోట్ల నుండి రూ.106 కోట్లకు**

తాను 2011లో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు బ్యాంక్‌లో కేవలం రూ. 21 కోట్ల డిపాజిట్లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం తన హ్యాట్రిక్ (మూడో విడత) చైర్మన్ పదవీకాలంలో అది రూ.106 కోట్లకు చేరిందని ఆయన గుర్తుచేశారు. రిటైర్డ్ ఉద్యోగులు,టీచర్లు నమ్మకంతో దాచుకున్న సొమ్ముకు ఇతర బ్యాంకుల కంటే 0.5% నుండి 1% వరకు అదనపు వడ్డీని నెలవారీ,త్రైమాసిక ప్రాతిపదికన సకాలంలో చెల్లిస్తున్నామని వివరించారు. నిత్యం ఆడిట్ పర్యవేక్షణ బ్యాంక్‌లో నిధుల దుర్వినియోగానికి తావే లేదని ప్రతిరోజూ, ప్రతి వారం కాంకరెంట్ ఆడిట్ రెగ్యులర్ ఆడిట్ ప్రక్రియలు నిరంతరం జరుగుతుంటాయి. బ్యాంక్‌ను పక్కదారి పట్టించాలని చూసే వారి మాటలను నమ్మి ఖాతా దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు.ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ భాస్కర్ కుమార్ ( మహర్షి),డైరెక్టర్లు జోలపాళ్యం దేవేంద్ర కుమార్ (చిన్ని), రవికాంత్, ఆకుల కృష్ణమూర్తి,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోపై తీవ్ర ఆరోపణలు చేసిన ఎంపీపీ సతీష్‌రెడ్డి

## ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని విమర్శలు

## మండల సర్వసభ్య సమావేశంలో వైసీపీ సభ్యుల ఆగ్రహం.

**పీలేరు (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా పీలేరు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల కార్యాలయంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివశంకర్‌పై ఎంపీపీ సతీష్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.రైతులకు ఎలాంటి సహకారం అందించడం లేదని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కూలీల పేర్లపై మస్టర్లు నమోదు చేసి, జేసీబీల ద్వారా పనులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని పార్టీలకు సమానంగా సహకరించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, గత నాలుగు సమావేశాల నుంచి ఇదే తీరులో కొనసాగుతున్నారని విమర్శించారు. టీడీపీ నాయకుల అభిప్రాయాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, వైసీపీ నాయకుల సూచనలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సమావేశంలో పాల్గొన్న వైసీపీ ఎంపీటీసీలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినప్పటికీ కొత్త పింఛన్లు, కొత్త ఇంటి పట్టాలు మంజూరు కాలేదని తెలిపారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లకు చెల్లించాల్సిన బిల్లులను ఇప్పటికీ పూర్తిస్థాయిలో విడుదల చేయలేదని ఆరోపించారు.పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వాటర్ ప్లాంట్ సిబ్బందికి పంచాయతీ నుంచి జీతాలు సక్రమంగా అందకపోవడంతో నీటి సరఫరా సరిగా జరగడం లేదని సభ్యులు పేర్కొన్నారు. దీంతో ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా ఒక్క బిందె నీటిని రూ.20 చెల్లించి కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఆర్‌ఓ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని సభ్యులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆర్‌ఐ మురగ, గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ కొనసాగుతోందని, ఓటర్ల నమోదు కార్యక్రమం కూడా ప్రారంభమైనందున పనులపై ప్రభావం పడుతోందని వివరించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు, ఎన్వీ చలపతి, హరిత మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి, విద్యుత్ శాఖ ఏఈ ఖాదర్ ఇలాహి తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# టిడిపి ఇన్చార్జి పై విమర్శలు చేయడానికి సిగ్గుండాలి

-మా వ్యక్తిగత సమస్యను రాజకీయం చేయవద్దు..

-రాజంపేట ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు ను రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆయన పై బురద చల్లే ప్రయత్నం

-వారసత్వంగా వస్తున్న 10 సెంట్లు స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని మా పైనే బెదిరింపులకు పాల్పడుతున్నారు

-మా పై సోషల్ మాధ్యమాలలో దుష్ప్రచారం చేసిన వారి పై పోలీసులకు పిర్యాదు చేస్తాం

-మీడియా సమావేశంలో మాలేపల్లి శివరాం నాయుడు కుటుంబ సభ్యులు

**సుండుపల్లె(ప్రజా సీమ)**

దొంగతనంగా మా భూమి కాజేసి,తాము ప్రశ్నిస్తే తమ మధ్య గల వ్యతిగత గొడవల్లో సంబంధం లేని టిడిపి ఇంచార్జి పై సిగ్గులేకుండా ఆరోపణలు చేస్తున్నారని, తమ కుటుంబ సభ్యులకు వస్తున్న సర్వే నెంబర్ 2021/బి లోని 10 సెంట్లు స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని తమపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు మాలేపల్లి శివరాం నాయుడు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మంగళవారం నాడు సుండుపల్లి మండల కేంద్రంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుండుపల్లి మండల కేంద్రంలో వారసత్వంగా 10 సెంట్లు భూమి తమ అనుభవంలోనే ఉందని, తమ కుటుంబ సభ్యులు ప్రమేయం లేకుండా కొంతమంది వ్యక్తులు అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని



సెటిల్మెంట్ కింద డబ్బులు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని వారు ఆరోపించారు. పార్టీ పెద్దలకు,సుండుపల్లి ప్రజలకు సోషల్ మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా రాజంపేట ఇంచార్జి జగన్మోహన్ రాజు పై రాజకీయ విమర్శలు చేయడం సిగ్గుమాలని చర్య అని అన్నారు.ఇది కేవలం మా కుటుంబ సమస్య మాత్రమే అని రాజకీయ సమస్య కాదని కొంత మంది ఉద్దేశపూర్వకంగానే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.మాధ్యమాలలో ప్రచారం చేసే వారు కూడా వాస్తవాలను గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.తమకు న్యాయం చేయాలని ఇటీవలే పి జి ఆర్ ఎస్ ద్వారా కలెక్టర్ ను కోరినట్లు బాధితులు తెలిపారు.

# ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలు అందజేసిన రాయలసీమ జోన్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు నియోజకవర్గం (ప్రజా సీమ)**

తిరుపతి జిల్లాఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీలో 154,155,156 పోలింగ్ బూత్ లకు సంబంధించి కొన్ని గతంలో మైనింగ్ విస్తరణ లో భాగంగా 2002 సంవత్సరంలో మ్యాపింగ్ అయిన ఓట్లకు ప్రస్తుత ఓట్లకు కు అడ్రస్సులు మైనింగ్ విస్తరణలో భాగంగా కొన్ని గ్రామాల ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగింది, వాటికి సంబంధించి సుమారు 800 ఓట్లు పైచిలుకు అడ్రస్సులు మారడం జరిగింది ఆ ఓట్ల కోసం బిఎల్ఓ తో బిఎల్ఎ మరియు రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కలిసి వాటి యొక్క అడ్రస్సులు ఏన్యూమరేషన్ పత్రాలు అందించే దానికి పర్యటించడం జరిగినది, ఈ కార్యక్రమంలో బిఎల్ఎ శీను, చంటి, అద్దె వెంకటేష్, భార్గవి ,బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వైఎస్ షర్మిలమ్మ అలుపెరుగని కృషి

## - ఆమె పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

## - కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మనుగడ ఉందంటే అందుకు కారణం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ అని కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామ కృష్ణారెడ్డి తెలిపారు.మంగళవారం సింగం రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత కొద్దిరోజులుగా వైఎస్ షర్మిలమ్మకు రాజ్యసభ టికెట్టు ఇవ్వనందున అలిగి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి,ఇతర పార్టీలోకి చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగు తుందని పేర్కొన్నారు. ఇందులో వాస్తవం లేదని, కాంగ్రెస్ పార్టీలో వైయస్ కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏవిధంగా అయితే స్వర్ణయుగంలాగా పాలన చేశారో, అదేవిధంగానే రాష్ట్ర అభివృద్ధి కోసం షర్మిలమ్మ కృషి చేస్తున్నట్లు తెలిపారు.కొన్ని కారణాల వల్ల రాజ్యసభ సీటు ఇవ్వలేదని,మరోసారి అవకాశం ఇవ్వడం ఖాయమని తెలిపారు. 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సింగం రామ కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.భారతదేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై.ఎస్ షర్మిలమ్మ కావడం తథ్యమని పేర్కొన్నారు.12 ఏళ్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అభివృద్ధి,సంక్షేమంలో ఎంతో వెనుకబడి ఉందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశ అభివృద్ధి గణనీయంగా జరిగిందని తెలిపారు.గ్రామీణ ప్రాంతంలోని పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా జీవనోపాధి కల్పించిన ఘనత సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,మన్మోహన్ సింగ్ లకు దక్కుతుందని కొనియాడారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని, నిత్యవసర సరుకులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయని,పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలు భారీగా పెరిగాయని విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వైయస్ షర్మిలమ్మ వెంటే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఉంటుందని,ఆమె ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీని వీడదని సింగం రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# అంగన్వాడీ కేంద్ర్రాలలో ఇండక్షన్ స్టవ్‌లను వినియోగించాలి

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లాలోని మొత్తం 1,792 అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇండక్షన్ స్టవ్‌లు మరియు వంట పాత్రలు సరఫరా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.మంగళవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామ సముద్రం అంగన్వాడీ కార్యకర్తలకు కలెక్టర్ చేతుల మీదుగా ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు ఆధునిక వంట సౌకర్యాలు అందించడం ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమన్నారు. ఇండక్షన్ స్టవ్‌ల వినియోగంతో వంట ప్రక్రియ సులభతరం కావడంతోపాటు సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు.అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందజేసిన ఇండక్షన్ స్టవ్‌లను తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సీడీపీవోలు,సూపర్వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు.కేంద్రాల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హైమావతి, సిడిపివో నీలవేణి,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# శ్రీకాళహస్తి పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా పోరాడాలి - సిపిఐ

కోగిలి.మునిచందు ముఖ్య అతిథులు: సిపిఐ ఏరియా కార్యదర్శి జనామాల.గురవయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ.గోపి

**ప్రజా సీమ ప్రతినిధి - శ్రీకాళహస్తి**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో నెలకొన్న వివిధ ప్రజా సమస్యల పరిష్కారం పై సిపిఐ ఆధ్వర్యంలో పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోగిలి.మునిచందు అధ్యక్షత వహించగా..సిపిఐ ఏరియా కార్యదర్శి జనామాల.గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ.గోపి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రతి రోజూ వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో వారి భద్రతకు ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తులకు రక్షణ కల్పించడంతో పాటు పట్టణంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. పట్టణంలో గంజాయి విక్రయాలు, వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమని యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గంజాయిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలో రోజురోజుకు తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య కారణంగా ప్రజలు, వ్యాపారులు, భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ట్రాఫిక్ నియంత్రణకు సమర్థవంతమైన కార్యాచరణ రూపొందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. గతంలో ప్రజల దాహార్తిని తీర్చిన పబ్లిక్ ట్యాపులను పునరుద్ధరించి పేద, మధ్య తరగతి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజా సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన



బాధ్యత కావాలని నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మించల.శివ, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, స్ట్రీట్ వెండర్స్ నాయకుడు మురళి, ఆటో యూనియన్ నాయకుడు తమిం, దిలీప్, జనార్ధన్, హరి, గంగమ్మ, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు...

# రేణిగుంట విమానాశ్రయంకు ఎస్టీ కమిషన్ చైర్మన్ చేరుకున్నారు

రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న జాతీయ షెడ్యూల్ తెగల ఎస్.స్టి కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యకు ఘన స్వాగతం పలికారు

**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**

తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం మంగళవారం రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకున్న జాతీయ షెడ్యూల్ తెగల ఎస్.స్టి కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యకు ఘన ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్. పి ఓ ఐ టి డి ఎ శ్రీనివాసురావు, కాళహస్తి ఆర్ డి ఓ భానుప్రకాష్ రెడ్డి, తదితరులు జాతీయ షెడ్యూల్ తెగల ఎస్.స్టి కమిషన్ చైర్మన్ కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు..





# తల్లికి వందనం నిధులు విద్యార్థుల అవసరాలకే వినియోగించాలి

తల్లిదండ్రుల్లో మరింత అవగాహన పెరగాలి

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ విద్యా సంస్కరణలకు ఎనలేని కృషి

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ

**ప్రజా సీమ ప్రతినిధి - గూడూరు టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల హాజరు పెంపు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం లక్షలాది కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండీ అబ్దుల్ రహీమ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు ఏసుపాకు పెంచలయ్య పేర్కొన్నారు. స్థానిక మీడియాతో వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అందులో "తల్లికి వందనం" పథకం అత్యంత కీలకమైనదిగా నిలిచిందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, సాంకేతిక ఆధారిత బోధన, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తూ.. ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి విద్యార్థికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారని విద్యాభివృద్ధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న "తల్లికి వందనం" నిధులు విద్యార్థుల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, చెప్పులు, స్టేషనరీ సామగ్రి, డిజిటల్ విద్యా అవసరాలు వంటి వాటి కోసం వినియోగించాల్సి ఉండగా..కొన్ని కుటుంబాల్లో ఈ నిధులు ఇంటి ఖర్చులు, అప్పుల చెల్లింపులు మరియు ఇతర అవసరాలకు మళ్లుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆవేదన



వ్యక్తం చేశారు.దీని కారణంగా కొంత మంది విద్యార్థులు ఇప్పటికీ పాత బ్యాగులు, చిరిగిన యూనిఫాంలతో పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. మరికొందరికి నోట్‌బుక్స్, పెన్నులు వంటి కనీస విద్యా సామగ్రి కూడా అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి రూపాయి పిల్లల విద్యకు వినియోగించినప్పుడే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ.. ఇంటి ఖర్చులు ఎప్పటికీ ఉంటాయని కానీ విద్యలో జరిగిన లోటు పిల్లల జీవితాంతం ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. అందువల్ల తల్లికి వందనం నిధులు అందిన వెంటనే ముందుగా పిల్లలకు అవసరమైన విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలని అనంతరం మిగిలిన మొత్తాన్ని ఇతర అవసరాలకు వినియోగించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రుల కమిటీలు ఈ అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. విద్యార్థుల విద్య కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో దూరదృష్టితో ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి. పిల్లల చదువు పై పెట్టే ప్రతి రూపాయి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది. తల్లికి వందనం నిధులు నిజంగా విద్యార్థుల విద్యకే ఖర్చు అయినప్పుడే ఈ పథకం పూర్తి స్థాయిలో విజయవంతమవుతుంది" అని వారు పేర్కొన్నారు...

# జూనియర్ కళాశాలలో మొదటిసారిగా అడ్మిషన్స్ ఫుల్ బోర్డు

శ్రీకాళహస్తిలోని ఏపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో మొదటిసారిగా అడ్మిషన్స్ ఫుల్ బోర్డు

జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్.

**ప్రజా సీమ : శ్రీకాళహస్తి.**

శ్రీకాళహస్తిలోని ఏపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో మొదటిసారిగా సీట్లు పూర్తి కావడంతో అడ్మిషన్స్ ఫుల్ బోర్డు పెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వేంకటేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రాప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా శ్రీకాళహస్తిలో బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంస్థల్లో 650 సీట్లు కలవని, గత 16 సంవత్సరాలలో మొదటిసారిగా అన్నీ సీట్లు పూర్తి కావడం విశేషం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ తెగల వారి అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాల పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. గిరిజన పాఠశాలలు, కళాశాలల్లో పౌష్టికహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, విశాలమైన తరగతి గదులు, ప్రశాంతమైన వాతావరణం వంటి మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్న నేపథ్యంలో సీట్లు పూర్తి కావడం తో అడ్మిషన్స్ ఫుల్ బోర్డ్ పెట్టడం జరిగిందని, ఇది సంతోషకర పరిణామమన్నారు.

# ఇ-డిస్ట్రిక్ట్,డివిజనల్, మేనేజర్స్ ఎంపిక ఉత్తర్వులు.

**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**





ఇ- డిస్ట్రిక్ట్ మేనేజర్, తిరుపతి పోస్ట్ కు మరియు ఇ-డివిజనల్ మేనేజర్, శ్రీకాళహస్తి పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. ఇ- డిస్ట్రిక్ట్ మేనేజర్, తిరుపతి పోస్టు కు మొత్తం 663 దరఖాస్తులు రాగా, అర్హత ఆధారంగా 640 మంది అభ్యర్థులు రాత పరీక్షకు అనుమతించబడ్డారు. వీరిలో 495 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు మరియు ఇ-డివిజనల్ మేనేజర్, శ్రీకాళ హస్తి పోస్టు కు 356 దరఖాస్తులు రాగా, అర్హతల ఆధారంగా 341 అభ్యర్థులను రాత పరీక్షకు అనుమతించబడ్డారు. ఈ 341 మంది అభ్యర్థులలో, 258 మంది అభ్యర్థులు శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ & పీజీ కళా శాలలో నిర్వహించిన రాత పరీక్షకు హాజ రయ్యారు. ఈ వ్రాత పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వారికీ ఇంటర్వ్యూ జరపగా, శ్రీ వి. వెంకట చంద్రదిత్య నా/శీ వి.వి.ఎస్. రామచంద్ర మూర్తి అత్యధిక మార్కులు సాదించి ఇ- డిస్ట్రిక్ట్ మేనేజర్ గా మరియు పి. ప్రభాస్ నా/శీ పి. నాగరాజ రావు రెండవ అత్యధిక మార్కులు సాధించి ఇ-డివిజనల్ మేనేజర్, శ్రీకాళహస్తి గా ఎంపిక అయ్యారు. వారికి కలెక్టర్ చేతుల మీదగా వుతర్వులు జారి చేయడమైనది.

# ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీలు

ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్ వెంకటేశ్వర్



**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్**

జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24×7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సి డబ్ల్యూ సి గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల తర్వాత ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్స్ లు గోడౌన్లో భద్రపరచడం జరిగిందని, ప్రతి నెల మరియు మూడు నెలలకు ఒకసారి గోడౌన్ లోపల పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోడౌన్ లోపల మరమ్మతులు ఏమైనా ఉన్నాయా అన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈరోజు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సందర్శించడం జరిగిందన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ అవసరాలు సరి చూసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్,





ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి, రేణిగుంట శ్రావణ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# జనసేన నియోజకవర్గ నాయకులు మాబాషా అధ్వర్యంలో చాయ్ విత్ జనసైనిక్స్

**ప్రజా సీమ - సూళ్లూరుపేట**

జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏపీ టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ సూచనల మేరకు, జనసేన పార్టీ నాయకులు షేక్ మాభాష నాయకత్వంలో నిర్వహిస్తున్న "చాయ్ విత్ జనసైనిక్స్" కార్యక్రమం సూళ్లూరుపేట పట్టణంలోని సాయినగర్ వద్ద నక్క హరిబాబు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలపై నాయకులు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవుల దాస్ , కయ్యాలకోటి, ఏంబేటి ప్రవీణ్, రేవంత్, భాను, నాగరాజు, కళ్యాణ్, ఢిల్లీ, రాజకుమార్, రాకేష్, వీర మహిళ సుజాత, కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇదే విధంగా పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.





# మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన

- శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం.

- ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మహిళలపై నేరాలు, మహిళల అక్రమ రవాణాపై చట్టపరమైన అవగాహన కల్పింపు.

- శక్తి యాప్, మహిళల రక్షణ చర్యలు, అత్యవసర హెల్ప్‌లైన్ సేవల వినియోగంపై వివరాలు.

- లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, ఉద్యోగ మోసాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన.

- సోషల్ మీడియా దుర్వినియోగం, గుర్తు తెలియని లింకులు, వీడియో కాల్స్ ద్వారా జరిగే మోసాలపై హెచ్చరిక.

- మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలపై చైతన్యం.

- మహిళలు, యువత సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని పిలుపు.

**ప్రజా సీమ : తిరుపతి.**





తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ అదనపు ఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో తిరుపతి సమీపంలోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల, కారకంబాడిలో శక్తి టీమ్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీలత పాల్గొని మహిళల భద్రత, సమాజంలో పెరుగుతున్న వివిధ రకాల నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సామాజిక సమస్యల వల్ల కలిగే పరిణామాలను వివరించి, ఇటువంటి ఘటనలను సహించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగంపై వివరించారు. సైబర్ నేరాల నేపథ్యంలో లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్, గుర్తు తెలియని లింకులు మరియు వీడియో కాల్స్ ద్వారా జరిగే మోసాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో ఫోటోలు, వ్యక్తిగత సమాచారం నిర్లక్ష్యంగా పంచుకోవడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను వివరించి, సురక్షితమైన డిజిటల్ వినియోగంపై సూచనలు అందించారు. యువత వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తన, మంచి అలవాట్ల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించి, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే మహిళల అక్రమ రవాణా, మహిళలపై జరిగే నేరాలు, సమాజంలో ఇటీవల చోటుచేసుకుంటున్న వివిధ సంఘటనలు, వాటి నుంచి రక్షణ చర్యలు, చట్టపరమైన అంశాలపై ఉదాహరణలతో అవగాహన కల్పించారు. మహిళలు మరియు యువత ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు. పోలీస్ ఎమర్జెన్సీ సహాయం 112.మహిళల హెల్ప్‌లైన్ 181.శక్తి / మహిళా భద్రత సహాయం 112. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930.సైబర్ ఫిర్యాదుల వెబ్‌సైట్ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098. అంబులెన్స్ సేవలు 108. ఆరోగ్య సలహా సేవలు 104 ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు యువత పాల్గొన్నారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అదనపు ఎస్పీ శ్రీలత పిలుపునిచ్చారు.

# జంటహత్యల కేసులో విస్తుపోయే విషయాలు

స్నేహితుల మధ్య ఇఎంఐ చిచ్చే కారణం

శ్రీధర్‌ను దారుణంగా హత్య చేసిన ప్రభాకర్ తదితరులు

ప్రభాకర్ తండ్రిని మట్టుబెట్టిన శ్రీధర్ బంధువులు

సూరారం గ్రామంలో హత్యలపై పోలీసుల దర్యాప్తు

**మెదక్,జూన్23ప్రజా సీమ :**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సురారం గ్రామంలో తీవ్ర కలకలం రేపిన జంట హత్యల కేసులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో ప్రాణ స్నేహితులైన శ్రీధర్, ప్రభు (ప్రభాకర్) మధ్య ఉన్న చిన్నపాటి ఆర్థిక వివాదం, ఆపై కుటుంబ గొడవలే ఈ దారుణ హత్యలకు దారితీశాయి. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. శ్రీధర్, ప్రభు గతంలో అత్యంత సన్నిహితంగా ఉండేవారు. ప్రభు బంధువుల నుంచి శ్రీధర్ ఒక ఆటోను ఈఎంఐ పద్ధతిలో తీసుకున్నాడు. అయితే, రెండు నెలల ఈఎంఐ బకాయిల విషయంలో వీరిద్దరి మధ్య గొడవ మొదలైంది. ఈ క్రమంలోనే గతంలో ప్రభు.. శ్రీధర్‌పై హత్యాయత్నానికి కూడా పాల్పడగా, అప్పట్లో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ గొడవ ఇలా ఉండగానే, శ్రీధర్‌కు వరుసకు చెల్లెలు అయ్యే అమ్మాయిని ప్రభు రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ వివాహంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు, పగ మరింత తీవ్రరూపం దాల్చాయి. ఈ వివాదాలను పరిష్కరించుకోవడానికి ఇద్దరూ ఒకచోట కలుసుకుని మాట్లాడుకుందామని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఒకరికొకరు లొకేషన్లు షేర్ చేసుకున్నారు. ఈ క్రమంలో చేగుంట మండలం అనంతసాగర్ వద్దకు శ్రీధర్ బైక్‌పై రాగానే.. అప్పటికే పథకం ప్రకారం అక్కడ వేచి ఉన్న ప్రభు, అతని స్నేహితులు ఆటోతో శ్రీధర్ బైక్‌ను బలంగా ఢీకొట్టారు. అనంతరం శ్రీధర్‌ను దారుణంగా హతమార్చి అక్కడి నుంచి పరారయ్యారు.

# గిరిజన సంక్షేమమే ఎం.వి రావు ఫౌండేషన్ లక్ష్యం

- గ్రామస్తులకు చిన్నారులకు హోమియో మందులు పంపిణీ

- సి.డి.పి.ఓ. ముని కుమారి

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

గిరిజనుల సంక్షేమమే ఎం.వి రావు ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఉద్దేశంతోనే గత మూడు నెలలుగా కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న గిరిజన కాలనీలో ఉన్న నిరుపేద గిరిజనుల సంక్షేమం కోసం లీలా మోహన్ కృష్ణ కృషి చేస్తున్నారని ఐసిడిఎస్ సిడిపిఓ.ముని కుమారి అన్నారు. కోట పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రశీలో ఆ కేంద్రం పరిధిలో ఉన్న నిండు గర్భవతులకు మంగళవారం సామూహిక శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోట ఐసిడిఎస్ సిడిపిఓ మీ కుమారి హాజరై మాట్లాడుతూ..అనునిత్యం పేదల సంక్షేమం కోసం ఎం.వి రావు ఫౌండేషన్ కృషి చేస్తూ..ఆ దిశలో వారికి కావలసిన అవసరమైన సదుపాయాలను అందిస్తూ.. గిరిజన కాలనీలో అక్షరాస్యత మెరుగుదల కోసం ఆరోగ్యపరంగా పౌష్టికాహారం గర్భవతులకు శ్రీమంత కార్యక్రమాలు నిర్వహించి వారికి సుఖ ప్రసాదం జరిగేలా వారి వంతు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. అనంతరం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు అందజేసిన శ్రీమంత సామాగ్రి అయిన చీర సారే గాజులు పసుపు కుంకుమ పండ్లు ఇతర సామాగ్రిని గర్భవతులకు ముందుగా హిందూ సాంప్రదాయానికి అనుగుణంగా గంధము కుంకుమ పెట్టి సామూహిక శ్రీమంతం నిర్వహించారు. అనంతరం స్థానిక కాలనీ వారికి గ్రామస్తులకు గర్భవతులకు అంగన్వాడీ చిన్నారులకు వేసవి కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు చూపకుండా హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, సిడిపిఓ ముని కుమారి, సూపర్వైజర్ కిష్టమ్మ, అంగన్వాడి కేంద్రం నిర్వాహకురాలు పెంచలమ్మ గ్రామస్తులు చిన్నారులు, గర్భవతులు పాల్గొన్నారు...





# విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీపై జిల్లా పరిశీలకులు తనిఖీ

**ప్రజా సీమ : ఎర్రావారిపాళ్యం.**

సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ఎస్ఆర్‌కేవీఎం కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిశీలకులు గీతా మంగళవారం పలు పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఆమె, స్టాక్ పాయింట్లు, పంపిణీ రికార్డులు, కిట్ల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి కిట్ల నాణ్యత, ఉపయోగంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి మూడు సెట్ల యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని, కిట్ల సరఫరాకు సంబంధించిన డెలివరీ చలానాలను తప్పనిసరిగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారుల గూగుల్ మీట్‌లో పాల్గొన్న గీతా, విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయంతో పర్యవేక్షించి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అర్హ విద్యార్థికి ప్రభుత్వం అందిస్తున్న కిట్లు సకాలంలో, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంఓ సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పాక్, ఖతార్‌లను నమ్మలేం

ఉగ్రవాదానికి ఊతమిచ్చిన ఘనత వారిది

బిన్‌లాడెన్‌ను దాచిపెట్టిన చరిత్ర పాక్‌ది

జెడి వాన్స్ వ్యాఖ్యలపై ఇద్దరు సెనేటర్ల విమర్శలు

**వాషింగ్టన్,జూన్23ప్రజా సీమ :**

పాకిస్థాన్‌పై ప్రేమను వ్యక్తం చేస్తూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై అమెరికాకు చెందిన ఇద్దరు సెనేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ దేశ ఉగ్రచరిత్ర గురించి ప్రస్తావిస్తూ, బిన్ లాడెన్‌ను దాచిన ఘనత పాక్‌దని అన్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, ఖతార్ దేశాలపై అమెరికాకు చెందిన ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు రిక్ స్కాట్, టిమ్ షీహీ ఘాటుగా స్పందించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన చరిత్ర ఆ దేశాలకు ఉందంటూ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కాగా, అమెరికా- ఇరాన్ శాంతి ఒప్పందానికి సంబంధించిన సాంకేతిక వివరాలపై స్విట్జర్లాండ్‌లో ఇటీవల చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి పాకిస్థాన్, ఖతార్ నాయకులతో వాన్స్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మేము పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నాం' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. అయితే, ఈ చర్చల్లో పాకిస్థాన్, ఖతార్‌లను నిష్పక్షపాత మధ్యవర్తులుగా చూడకూడదని సెనేటర్ రిక్ స్కాట్ తేల్చి చెప్పారు. మధ్యప్రాచ్యంలో యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలే వాషింగ్టన్‌కు నిజమైన మిత్రదేశాలని పేర్కొన్నారు. ఆ దేశాలనూ అమెరికా చర్చల్లో చేర్చుకోవాలని స్కాట్ సూచించారు. 'మన నిజమైన స్నేహితులు ఎవరో ఇప్పటికే అందరికీ స్పష్టంగా తెలిసి ఉండాలి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన సుదీర్ఘ చరిత్ర ఖతార్, పాకిస్థాన్‌లకు ఉంది. ప్రస్తుతం వారు అర్థవంతమైన శాంతిని సాధించడం కంటే ఇరాన్ దశాబ్దాల నాటి ఉగ్రవాద ప్రచారాన్ని ప్రోత్సహించడానికే మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. అందరికీ ప్రయోజనం చేకూర్చే ఆచరణీయమైన ఒప్పందానికి ఇంకా ఆస్కారం ఉంది' అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మోంటానా సెనేటర్ టిమ్ షీహీ కూడా పాకిస్థాన్‌ను విమర్శించారు. 'పాకిస్థాన్ ఒక దశాబ్దం పాటు బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చిందనే విషయాన్ని మనం మరిచిపోకూడదు. పాకిస్థానీలు ఐఎస్ఐ ద్వారా మాపై పోరాడే వారికి నిధులు సమకూర్చారు. ముఖ్యంగా అయతుల్లాకు నిధులు అందించారు. ఖతార్ కూడా దశాబ్దాలుగా ఉగ్రవాద సంస్థలకు మనీలాండరింగ్ ద్వారా డబ్బును అందిస్తోంది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ శాంతి ఒప్పందంలో పాకిస్థాన్, ఖతార్‌లు పాల్గొంటే.. ఆ చర్చల్లో యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలనూ చేర్చుకోవాలి. మధ్యప్రాచ్యంలో ఆ మూడు దేశాలే అమెరికాకు నిజమైన మిత్రదేశాలు' అని పేర్కొన్నారు. కాగా, వీరి వ్యాఖ్యలు ఇప్పటికే ఉన్న వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది.

# ఆదర్శకుటుంబం ఆలస్యం అవుతోందా ?

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న క్రేజీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు ఇటీవల వార్తలు వినిపించాయి. కానీ పరిస్థితులు చూస్తుంటే అందుకు అనుగుణంగా లేవు అనే టాక్ వినిపిస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఈ సినిమా విడుదలపై ఒక షాకింగ్ గాసిప్ గట్టిగా వినిపిస్తోంది. ఈ మోస్ట్ అవేటెడ్ మూవీ అనుకున్న సమయానికి రావడం లేదని వాయిదా పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని టాక్ నడుస్తోంది. ఈ సినిమా షూటింగ్ లో కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయని, కొన్ని సీన్స్ రీ షూట్ చేస్తున్నారని అక్టోబర్ 2లు షూటింగ్ ఫినిష్ అయ్యే అవకాశం లేదని టాక్. ఒకవేళ ఈ అక్టోబర్ లాంగ్ వీకెండ్ డేట్‌ను గనుక మేకర్స్ మిస్ చేసుకుంటే.. ఆ తర్వాత ఈ ఏడాదిలో సరైన విండో దొరకడం కష్టమేనని ఇండస్ట్రీ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే జరిగితే, 'ఎకె 47' చిత్రాన్ని ఏకంగా 2027 సమ్మర్ సీజన్‌కు మాత్రమే పోస్ట్‌పోన్ చేసే అవకాశాలు ఉన్నట్లు గట్టిగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ గాసిప్స్ పై ప్రొడక్షన్ హౌస్ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు అలాగే ఖండించలేదు. దీంతో వెంకీ ఫ్యాన్స్ కాస్త కంగారు పడుతున్నారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ అనుకున్న సమయానికే వస్తుందా లేదా లాంగ్ డిలే అవుతుందా అనేది తెలియాలంటే మేకర్స్ క్లారిటీ ఇచ్చే వరకు వేచి చూడాల్సిందే.




# విజయ్‌ను అన్ ఫాలో చేసిన త్రిష

కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో విజయ్- త్రిష పేర్లు వైరలైన విషయం తెలిసిందే. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వీరిద్దరూ విడిపోయారని ప్రచారం జరుగుతోంది. జూన్ 22న విజయ్ పుట్టినరోజు కావడంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ సీఎం అయ్యాక తొలి పుట్టినరోజు కావడంతో త్రిష విషెస్ కోసం అందరూ ఎదురుచూశారు. ప్రతి సంవత్సరం ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపే త్రిష మాత్రం ఈసారి ఎలాంటి పోస్ట్ పెట్టకపోవడంతో నెట్టింట కొత్త చర్చ ప్రారంభమైంది. కొన్నేళ్లుగా విజయ్ పుట్టినరోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను త్రిష పంచుకునే వారు. కానీ, ఈసారి ఆమె మౌనంగా ఉండడంతో పాటు.. ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ను అన్‌ఫాలో చేశారు. దీంతో ఈ అంశంపై నెట్టింట చర్చ జరుగుతోంది.



# పెద్ది తరవాత బుచ్చిబాబులో మార్పు
## కొత్త సినిమా కోసం వేగం పెంచాలని నిర్ణయం


టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు. దీంతో 'ఉప్పెన' తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది.

# బాహుబలి ది ఎటర్నల్ వార్
## కీలక అప్‌డేట్‌ను అందించిన ప్రభాస్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు మరో సర్‌ప్రైజ్ అందించారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న కొత్త యానిమేషన్ ప్రాజెక్ట్ 'బాహుబలి: ది ఎటర్నల్ వార్'కు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ప్రభాస్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ అభిమానుల్లో భారీ ఆసక్తిని పెంచారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యానిమేషన్ రూపంలో ప్రభాస్ యోధుడి అవతారంలో కనిపించడం అభిమానులకు గూస్‌బంప్స్ కలిగిస్తోంది. 'బాహుబలి' ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక యానిమేషన్ ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఫ్రాన్స్‌లోని 'అన్నెసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026'లో 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' ఎంపిక కావడం భారతీయ సినీ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. ఈ ఫెస్టివల్‌లో నిర్వహించే 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' సెషన్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యానిమేషన్ రంగానికి చెందిన ప్రముఖులు, స్టూడియోలు, నిర్మాతలు, దర్శకుల సమక్షంలో ఈ ప్రాజెక్ట్ ప్రదర్శించబడనుండటం విశేషం. ప్రభాస్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆయన చేసిన పోస్ట్ కొద్ది నిమిషాల్లోనే లక్షలాది లైక్స్, వేలాది కామెంట్లను సొంతం చేసుకుంది. ఈ యానిమేషన్ చిత్రాన్ని ఆర్కా మీడియా వర్క్స్ నిర్మిస్తోంది. 'బాహుబలి' ఫ్రాంచైజీని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ ప్రాజెక్ట్‌కు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ యానిమేషన్ దర్శకుడు ఇషాన్ శుక్లా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రభాస్ తన పోస్ట్‌లో .. బాహుబలి: ది ఎటర్నల్ వార్ ప్రాజెక్ట్ అన్నెసీ యానిమేషన్ ఫెస్టివల్‌కు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. మా టీమ్ నిజంగా అద్భుతమైన పనిని చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను ప్రపంచం ఎప్పుడెప్పుడు చూస్తుందా అని నేను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అని పేర్కొన్నారు.

# వారసత్వం ఉన్నా... కష్టపడితేనే ఫలితం
## - ప్రేక్షకులు ఊరికే ఆదరిస్తానుకోరాదు - నటుడు రామ్ చరణ్



సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ.. ప్రేక్షకులు ఎప్పుడూ నటుడి నటను చూసే ఆదరిస్తారని రామ్ చరణ్ అన్నారు. తాజాగా ఆయన 'రిపబ్లిక్ సమ్మిట్'లో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బిజినెస్ భాషలో చెప్పాలంటే.. 'పెద్ది' సినిమా తన కెరీర్‌కు బెస్ట్ 'స్టార్టప్' లాంటిదని వెల్లడించారు. నా చిన్నప్పుడు దర్శకులు, నిర్మాతలు 'మీ నాన్న కంటే బాగా చేయాలి' అని చెప్పినప్పుడు బాధ్యతగా అనిపించేది. నేను ఆ ఒత్తిడిని పెద్దగా పట్టించుకోలేదు. మా నాన్న ఇంట్లో సరదాగా ఉంటారు. మా డైనింగ్ టేబుల్ మీద సినిమా చర్చలు, స్టార్డమ్ ముచ్చట్లు ఎప్పుడూ రానిచ్చేవారు కాదు. సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడం వల్ల త్వరగా ఒక మంచి వేదిక దొరుకుతుందనేది నిజమే.. కానీ, ప్రేక్షకులు మనల్ని ఎవరి వారసుడు అని చూడరు.. మొదటి సినిమా తర్వాత కేవలం మన కష్టం, నిజాయతీ మాత్రమే చూస్తారు. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఆయన నాకు ఎప్పుడూ నటన పరంగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వలేదు. నన్ను వేలు పట్టి నడిపించలేదు. కానీ క్రమశిక్షణ విషయంలో ఆయనే నాకు స్ఫూర్తి అని చెప్పారు. ఓటీటీల ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. థియేటర్లు, ఓటీటీలు రెండూ ఒకదానికొకటి సాయం చేసుకుంటూ ముందుకు సాగాలి.

# మా ఇంటి బంగారాన్ని అభినందించిన మెగాస్టార్



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు. అలాగే సమంత నటనను ప్రత్యేకంగా ప్రశంసించిన ఆయన, సమంత నటన అద్భుతంగా ఉంది. ముఖ్యంగా చీరకట్టులో ఆమె చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటువంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు అవసరం. ఈ విజయానికి సమంత, నందిని రెడ్డి, రాజ్ మరియు మొత్తం చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. మరోవైపు జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. చిరంజీవి సతీమణి సురేఖ సమంత దంపతులకు కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా 'కొత్త అధ్యాయం' అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. దీనిపై సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. సమంత ప్రగ్నెన్సీ విషయంలో చిరు ఈ కామెంట్ చేశారా అని పలువురు ముచ్చటించుకుంటున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma